నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16



# విజన్ 2047

వికాసం... గులాబీ లక్ష్యం

విధ్వంసం... హస్తం నైజం

## హైదరాబాద్ అభివృద్ధి విజన్-2047 ప్రకటించిన మంత్రి కేటీఆర్

*ఒక మంచి ఆలోచన... నవ సమాజాన్ని నిర్మించగలదు. అదే ఒక దుర్మార్గపు ఆలోచన... సమాజంలో విధ్వంసాన్ని రేప గలదు. అందుకే ఆలోచన తీరు ఎలాంటి దనేది ఆ నాయకుల దృక్పథానికి అద్దం పడుతుంది. తాజా ఎన్నికల నేపథ్యంలో మంత్రి కేటీఆర్ హైదరాబాద్ అభివృద్ధిపై విజన్-2047 ప్రకటించారు. స్వాతంత్ర్యం వచ్చిన వందేండ్లు పూర్తయ్యే నాటికి హైదరాబాద్ నగరం ఇలా ఉండాలనే అద్భుతమైన ఆకాంక్షను కేటీఆర్ తన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రజల ముందుంచారు.*



**రాష్ట్రవ్యాప్తంగా** ఏడు మార్గాల్లో 792 కిలోమీటర్ల పర్యావరణహితమైన, అత్యంత వేగవంతమైన ర్యాపిడ్ రైల్ ట్రాన్స్‌పోర్టు సిస్టం (ఆర్ఆర్‌టీఎస్) ఏర్పాటుకు ప్రతిపాదించారు. పదేండ్లలో అవుటర్‌కు అనుగుణంగా సహా గ్రేటర్ నలుదిక్కులా 415 కిలోమీటర్ల మెట్రో మార్గాన్ని పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ఎంచుకున్నారు. నగరంలో 24 గంటల నీటిసరఫరా, వరద నివారణ, సేఫ్ సిటీలో భాగంగా భవిష్యత్‌లో మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాలు ఏఐ, ఇంటర్‌నెట్ ఆఫ్ థింగ్స్ వంటి సాంకేతికత వినియోగంతో పాటు పర్యాటక హబ్‌గా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్పష్టం చేశారు. అదేవిధంగా 2036 నాటికి హైదరాబాద్‌ను ఒలింపిక్ గేమ్స్‌కు వేదిక చేయాలనే బృహత్తర లక్ష్యాన్ని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఇదిలా ఉంటే కొన్నిరోజుల కిందట బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హైదరాబాద్ అభివృద్ధిపై స్పష్టం చేసిన విజన్ అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. రవాణా వ్యవస్థలో భాగంగా నగరంలో సొరంగాలు నిర్మిస్తానని ప్రకటించారు. కానీ, వాస్తవంగా నిపుణుల అభిప్రాయం మేరకు... హైదరాబాద్ నగరం సొరంగాల నిర్మాణానికి అనువైనది కావచ్చుగానీ.. మెట్రో వంటి ప్రజా రవాణాతో పోలిస్తే వ్యయం మూడు రెట్లు ఉండటంతో పాటు సాంకేతిక సమస్యలు అనేకం ఉన్నాయి. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్. 45 నుంచి కేబీఆర్ పార్కు వరకు మూడు మార్గాల్లో సుమారు ఐదు కిలోమీటర్లు ఇదే తరహాలో సొరంగం నిర్మించేందుకు కొంతకాలం కిందట ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. కానీ అధ్యయనం చేసిన కమిటీ సాధ్యం కాదని నివేదిక ఇచ్చింది. ఈ నేపథ్యంలో పదుల సంఖ్యలో సొరంగాలు అంటే సాధ్యమేనా..అంటే సమాధానం లేని ప్రశ్నే.

సెంటర్ స్ప్రెడ్‌లో.. — **- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ)**



శుక్రవారం మెట్రోలో ప్రయాణించిన మంత్రి కేటీఆర్‌తో సెల్ఫీ తీసుకుంటున్న ప్రయాణికులు

## మీలాంటి నాయకుడు.. మాకుంటే బాగుండు

- హైదరాబాద్ చాలా గొప్పగా ఉంది
- మెట్రోలో ఇతర రాష్ట్రాల ప్రయాణికుల ప్రశంసలు
- మెట్రో రైలులో మంత్రి కేటీఆర్ సందడి
- రాయదుర్గం నుంచి బేగంపేట వరకు ప్రయాణం
- వివిధ అంశాల ప్రస్తావన..
- నగరాభివృద్ధిపై ముగ్ధులైన ప్రయాణికులు

7

CHERMAS®
Special YEAR END Offers!

CHEROKEE LADIES TROUSERS Flat Rs.299/- MRP upto Rs.1499/-
CHEROKEE LADIES JEANS Flat Rs.399/- MRP upto Rs.1499/-
CHEROKEE LADIES TOPS Flat Rs.399/- MRP upto Rs.1599/-
CHEROKEE GIRLS PRINTED LEGINGS Flat Rs.199/-
CHEROKEE BOYS T-SHIRTS Flat Rs.229/-
CHEROKEE GIRLS T-SHIRTS Flat Rs.169/-
LADIES SELECTED FOOTWEAR FLAT 50% OFF
KIDS LIGHTING SHOES
FANCY FOOTWEAR for Boys, Girls & Ladies
FRESH ARRIVALS BOYS & GIRLS ETHNIC WEAR
OCTAVE MENS & BOYS T-SHIRTS & SWEAT SHIRTS & HOODIES 20% to 30% OFF
BUTTERFLY MENS SHIRTS Flat Rs.499/- MRP Rs.1499/- to 1999/-
KAIJAS MENS 100% COTTON CARGO PYJAMAS Rs.495/- ONWARDS

BIG DISCOUNTS on National Brands and Many More Offers
SK-ONE ABIDS • SEC'BAD • MALAKPET SHARATH CITY CAPITAL MALL, KONDAPUR
•CONDITIONS APPLY